నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 21 నవంబర్ 2025 పేజీలు 11


## విద్యార్థుల ఉత్తీర్ణతకు
# ఉపాధ్యాయులు కృషి చేయాలి
### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన విద్యా బోధనను అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఉపాధ్యాయులను సూచించారు. గురువారం ఎన్.బి.టి.నగర్‌లోని ప్రైమరీ,ఉన్నత పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యా బోధన అందించడంతోపాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఆమె సూచించారు. ప్రైమరీ,ఉన్నత పాఠశాలలు,భవిత కేంద్రాన్ని ,క్రీడ మైదానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి,ఉపాధ్యాయులకు ఆమె పలు సూచనలను చేశారు. ప్రైమరీ,ఉన్నత పాఠశాలలు భవిత సెంటర్‌లో పిల్లలతో పాటు ఉపాధ్యాయులు సంఖ్య, అందుతున్న విద్య బోధన తీరున కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రంలోగల పిల్లలపై మిగతా 2లో

## రోడ్డు విస్తరణ పనులు
# వేగవంతంగా పూర్తి చేయాలి

అధికారులతో కలిసి శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి లోని శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్‌పూర్ వరకు రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న 4 లైన్ల రహదారి,2-లైన్ల సర్వీస్ రోడ్డు విస్తరణ పనులను గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో పాటు ప్రాజెక్ట్స్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రహదారి విస్తరణ పనులు ప్రారంభించిన నేపథ్యంలో సంతోషం వ్యక్తం చేస్తూ పనుల్లో వేగం పెంచి,ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.రహదారి విస్తరణ తో కలిగే ప్రధాన ప్రయోజనాలను వివరిస్తూ జాతీయ రహదారి 65 నుండి అమీన్‌పూర్ వరకు ప్రయాణం మరింత సులభంగా , ట్రాఫిక్ రహితంగా మారుతుందని అన్నారు.ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం. 4 కు మరింత వేగంగా చేరుకోవడానికి ఇది తోడ్పడుతుందని అన్నారు. మిగతా 2లో

# స్టాండింగ్ కమిటీలో 18ఎజెండా అంశాలు, 6 టేబుల్ ఐటమ్‌లకు ఆమోదం
### నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 18 ఎజెండా అంశాలు, 6 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, మహ్మద్ సలీం, డా.ఆయేషా హుమేరా, మహాలక్ష్మి రామన్ గౌడ్, సి.ఎన్.రెడ్డి, మహమ్మద్ బాబా ఫసియుద్దీన్, బూరుగడ్డ పుష్ప లు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.**స్టాండింగ్ కమిటీ అమోదం పొందిన 18 ఎజెండా అంశాలు:** 1. జిహెచ్ఎంసి- సీఈ (మెయింటెంట్) - సర్కిల్ - 17 లోని 100వ వార్డు సనత్‌నగర్ లో జెన్ టెక్నాలజీస్ ఇండస్ట్రియల్ ఏరియా ఎదురుగా నీరు నిలవకుండా చూసేందుకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం పరిపాలన అనుమతి. 2. ప్రస్తుత ఒవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ నుండి సంతోష్ నగర్ వైపు ఎడమ వైపునకు 30 మీటర్ల నుండి 32.5 మీటర్లు %ఽ% 45 మీటర్ల వెడల్పుతో ప్రతిపాదిత నిర్మాణం కోసం రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ ఆమోదం - 7 ఆస్తుల ను స్వాధీనం చేసుకోవడానికి కార్పొరేషన్‌కు సిఫార్సు. 3. హెచ్ -సిటీ కింద ప్రతిపాదిత 30 మీటర్లు %ఽ% 15 మీటర్ల నుండి 20.5 మీటర్ల వెడల్పు గల 4%-% లేన్ యూని-డైరెక్షనల్ రసూల్ పుర జంక్షన్ నిర్మాణం కోసం సవరించిన రోడ్డు అభివృద్ధి ప్రణాళిక ఆమోదం కోసం అభ్యర్థన. ప్రతిపాదించిన విధంగా (26) ఆస్తుల సంఖ్యను స్వాధీనం చేసుకోవడానికి వీలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మిగతా 2లో



# రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనసాంద్రత, అభివృద్ధికి అనుగుణంగా రహదారి విస్తరణ పనులు సాగుతున్నాయని అన్నారు.భవిష్యత్తు ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ లింక్ రోడ్ అత్యంత కీలకమని పేర్కొన్నారు.ట్రాఫిక్ తగ్గి, ప్రయాణ సమయం, వాహనాల ఇంధన వ్యయం తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. గతంలోనూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక ఫ్లైఓవర్లు, రోడ్లు, లింక్ రోడ్లు విజయవంతంగా నిర్మించామని, ప్రజల సౌకర్యం కోసం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఈఈ నామ్యా, డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ యాదవ్, ఏఈ సౌమ్య, టౌన్ ప్లానింగ్ టీపీఎస్ రోహన్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, పోచయ్య, ఎల్లమయ్య, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 18ఎజెండా అంశాలు, 6 టేబుల్ ఐటమ్‌లకు ఆమోదం

**మొదటి పేజీ తరువాయి :** సీతఫల్ నుండి ఆమోదం పొందడానికి ఆమోదం. 4. హెచ్- సిటీ కింద ఏవో సి సెంటర్ చుట్టూ పై ఓవర్/%=వదీ% మరియు ప్రత్యామ్నాయ రహదారి యొక్క ప్రతిపాదిత నిర్మాణం కోసం (2) సెట్ల ఆర్ డి పి ల ఆమోదం కోసం అభ్యర్థన. ఆర్కె పురం జంక్షన్ మినహా కంటోన్మెంట్ ప్రాంతం కింద ప్రతిపాదిత 16.61 మీటర్లు, 30.50 మీటర్లు, 33.00 మీటర్లు, 19.30 మీటర్లు %డ% 45.0 మీటర్ల వెడల్పుతో ప్రతిపాదిత నిర్మాణం. సీతఫల్, సెకండ్-బెడ్ కంటోన్మెంట్ బోర్డు నుండి ఆమోదం పొందడానికి ప్రతిపాదించిన విధంగా (10) ఆస్తుల సంఖ్యను స్వాధీనం చేసుకోవడానికి - కార్పొరేషన్‌కు సిఫార్సు . 5. కూకట్‌పల్లి జోన్‌లోని మూసాపేట్ సర్కిల్‌లోని వార్డ్ నెం.114, కె.పి.హెచ్ బి కాలనీలోని 4వ దశలో ఉన్న మల్లికార్జున్ ఫంక్షన్ హాల్‌లోని ఒక భాగంలో ప్రాథమిక ఆహార పరీక్షా ప్రయోగశాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని మరియు పైన పేర్కొన్న పనులకు రూ.5.00 కోట్ల మంజూరు కోసం కార్పొరేషన్‌కు అనుమతిని సిఫార్సు చేసి, పరిపాలనా అనుమతికి విజ్ఞప్తి. 6. చౌమహల్ల ప్యాలెస్ సమీపంలోని ఖిల్వత్ వద్ద మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, నిర్వహణ మరియు నిర్వహణ కోసం డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన 15 సంవత్సరాల రాయితీ వ్యవధి మరియు పనితీరు ఆధారంగా (5) సంవత్సరాల పొడిగింపుతో రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ని పిలవడానికి ప్రతిపాదనకు ఆమోదం పొందాలని అభ్యర్థన. 7. 2025-26 ఆర్థిక సంవత్సరానికి "వన్ టైమ్ స్కీమ్" పై తదుపరి ఉత్తర్వులు జారీ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడంలో కమిషనర్, జిహెచ్ఎంసి తీసుకున్న చర్యను ఆమోదించాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి అభ్యర్థన. 8. ఫతేహ్‌నగర్ మరియు సనత్‌నగర్ జంక్షన్లలో ఫ్లైఓవర్ గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణ ప్రతిపాదనకై సుమారు 700 మీటర్ల పొడవులో మాస్టర్ ప్లాన్ రోడ్డును 45 మీటర్ల నుండి సుమారు 68.9 మీటర్ల వరకు విస్తరించడంతో 106 ఆస్తుల స్వాధీనంతో వీటిని మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని ప్రభుత్వానికి తెలియజేయడం. 9. (ఏ) ఫలక్‌నుమాలో ఉన్న ప్రస్తుత బ్రాడ్-గేజ్ లైన్ ఆర్‌ఓబీకి సమాంతరంగా మరో ఆర్‌ఓబీ నిర్మాణానికి సవరించిన పరిపాలనా ఆమోదం. (బి) 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి ప్రధాన రోడ్డు అభివృద్ధి పథకం కింద అదనపు వ్యయం కోసం అనుమతి. 10. బల్కంపేట్ ఎల్లమ్మ టెంపుల్ రోడ్ నుండి సనత్‌నగర్ వరకు ఉన్న ఫతేనగర్ ఫ్లైఓవర్ పునరుద్ధరణ పనులకు పరిపాలనా ఆమోదం రాటిఫికేషన్ కోసం అనుమతి. 11. ఖైరతాబాద్ జోన్‌లోని 10 క్రీడా సముదాయాల నిర్వహణ మరియు కార్యకలాపాల కోసం టెండర్లను ఆహ్వానించేందుకు అనుమతి. 12. శేరిలింగంపల్లి (సర్కిల్-20)లోని ఖాజాగూడా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను మరమ్మతులు/నిర్వహణ కోసం ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇచ్చే ప్రతిపాదన. 13. గేమ్స్ ఇన్‌స్పెక్టర్ ఓ. వీరానంద ని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్‌గా పదోన్నతి చేసి జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగంలో పోస్టింగ్ చేయడం. 14. (%ఖ%) ఈ టి ఎస్ సి సిస్టమ్ అధ్యయనం/డిజైన్/అమలు కోసం సాంకేతిక సహాయం/పిఎంయు సేవలకు (ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా) పరిపాలనా ఆమోదం. (%ఎ%) ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంతో 4 సంవత్సరాల పిఎంయు సహాయ ఒప్పందం. 15. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి క్లాక్ టవర్ వరకు పర్యాటక ప్రాంతాల పరిశుభ్రత మరియు సంరక్షణ లక్ష్యంగా 3 ఏళ్ల అవుట్‌సోర్స్ ప్రాజెక్టును నిర్వహించేందుకు ఎం /ఎస్ లోక్సోరా కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ( %×ఇశీథు జశీశీజూశీశీఫ్వ వాఎశీజఆవిఎంాజ్. %్ఎ%) ను నియమించడానికి అనుమతి.16. సికింద్రాబాద్ జోన్‌లో సర్కిల్స్ 12, 13, 14, 17 %డ% 18 లో పరిశుభ్రత నిర్వహణ కోసం ప్రత్యేక ఏజెన్సీలతో 1 సంవత్సరపు ఒప్పందానికి %వ%-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లను ఆహ్వానించేందుకు మరియు నిధులు మంజూరు చేయడానికి అనుమతి. 17. జిహెచ్ఎంసి ఆదాయం మరియు వ్యయాల స్టేట్‌మెంట్ (21-08-2025తో ముగిసిన నెలకు) స్టాండింగ్ కమిటీకి సమాచారం కోసం అందజేయడం.

18. జిహెచ్ఎంసి ఆదాయం మరియు వ్యయాల స్టేట్‌మెంట్లు (30-09-2025 మరియు 31-10-2025తో ముగిసిన నెలలకు) స్టాండింగ్ కమిటీకి సమాచారం కోసం అందజేయడం.

**స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిన ఆరు టేబుల్ ఐటమ్‌లు**

1. అబిడ్స్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 56 సెల్లార్ దుకాణాల కోసం టెండర్/పబ్లిక్ వేలం నిర్వహణలో, పూర్వ లీజుదారుకు "ఫస్ట్ రైట్ ఆఫ్ రిఫ్యూజల్" (ప్రాధాన్య హక్కు) ఇవ్వడం. 2. కుత్బుల్లా పూర్ సర్కిల్ ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ లీజును మరో 3 సంవత్సరాలకు పొడిగించడం.

3. జిహెచ్ఎంసి వాహనాల ( స్వచ్ఛ ఆటో లు, స్వీపింగ్ వాహనాలు, ఫాగింగ్ వాహనాలు మొదలైనవి) కోసం %ఊూ% ఆధారిత వాహన ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు సర్వీస్ ప్రొవైడర్‌ను ఎంపిక చేయడం.4. జిహెచ్ఎంసి ఫిర్యాదుల నిర్వహణ కోసం (%ూ%) 50 సీట్ల ఇన్‌బౌండ్ కాల్ సెంటర్ (%జువీ=×%) ఏర్పాటు చేయడంతో (%దీ%) కాల్ సెంటర్ సర్వర్ మౌలిక వసతులను అప్‌గ్రేడ్ చేయడం.5. గెలీలియో నగర్ (కాప్రా సర్కిల్%-%1)లోని ఓపెన్ స్పేస్‌లో స్పోర్ట్స్ అరీనా అభివృద్ధి చేయడం.6. జిహెచ్ఎంసి చట్టం సంబంధిత సెక్షన్ ప్రకారం, జీహెచ్ఎంసీ హిల్ లాక్ భూమిని జూబ్లీహిల్స్‌లోని ప్రైవేట్ యజమాని భూమితో మార్పుకోవాలనే వినతి.

# శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం

## గురుస్వామి చందు ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువు, శరణు ఘోషతో దయాంతరాల్లోని కరుణను వెలికితీసే సాధనే అయ్యప్ప దీక్ష అని గురుస్వామి బొర్రా చందు ముదిరాజ్ అన్నారు. గురువారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గురుస్వామి బొర్రా చందు ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి ఆధ్వర్యంలో లాలు స్వామి నాగార్జున ఆచార్యులు కరకములములచే ఘనంగా శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిహర సుతుడు, ఆనంద చిత్తుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మ శాస్త్ర దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, ఆవుల పావని జగన్ యాదవ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నిబంధనలు అలవాటుగా మార్చుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. గురువారం కెపిహెచ్బి కాలనీ ఇగ్నైట్ జూనియర్ కళాశాలలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ వారి సౌజన్యంతో, సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకపోవటం, హెల్మెట్ ధరించటం, సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నైట్ కళాశాల చైర్మన్ రమేష్, ఎస్.సి.ఎస్.సి మేనేజర్ మహేష్, ట్రాఫిక్ వాలంటీర్లు శ్రీనివాస రెడ్డి, వెంకట రెడ్డి, (ఐస్ క్రీం), బ్రహ్మం, ఇగ్నైట్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల ధరించడం జన్మజన్మల పుణ్యం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అయ్యప్ప మాలధరించడం జన్మజన్మల పుణ్యమని ఏకాగ్రత మానసిక ప్రశాంతత దైవచింతన పెంచుతుందని, నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుందని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నాయకులు, అయ్యప్ప స్వాములు మాజీ ఎమ్మెల్యేని కలిసి ఆహ్వానాలను అందజేయడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరణించినా జీవించండి" - శరీర దానం స్ఫూర్తితో

## కొండకింది కమలమ్మ భౌతిక దేహాన్ని మమతా మెడికల్ కాలేజీకి అప్పగించిన కుటుంబ సభ్యులు



మియాపూర్,మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా రామన్నపేట మండలం, నీర్నాముల గ్రామానికి చెందిన కొండకింది కమలమ్మ ( 90) మదీనాగూడ లో మై హోమ్ జెవెల్ గేటెడ్ కమ్యూనిటీలో చిన్న కూతురు సుగుణ%-%దశరథ్ రెడ్డి ల వద్ద నివసిస్తూ గురువారం మృతి చెందారు.ఈ ఏడాది ఏప్రిల్‌లో మై హోమ్ జెవెల్ గేటెడ్ కమ్యూనిటీ క్లబ్ హౌస్‌లో "మరణించినా జీవించండి" అనే నినాదంతో, "అఖిల భారత శరీర%-%అవయవ దాతల సంఘం" ఆధ్వర్యంలో గూడూరు సీతామాలక్ష్మి సారథ్యంలో జరిగిన శరీర అవయవ దాన అవగాహన కార్యక్రమంలో కమలమ్మ ,ఆమె కుటుంబం పూర్తి శరీర దానం చేయడానికి ముందుకు వచ్చారు.ఈ నిర్ణయాన్ని గౌరవిస్తూ, కమలమ్మ కుటుంబ సభ్యులు అంగీకరించారు.ఈ క్రమంలో హైదరాబాద్ మమతా మెడికల్ కాలేజీ సిబ్బంది వైద్య పరిశోధనల కోసం తీసుకెళ్లారు.కమలమ్మ జీవిత నేపథ్యం ఎంతో విశిష్టం. ఆమె భర్త కొండకింది శ్రీనివాస రెడ్డి 1940%-%48 మధ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ తరఫున నిలబడ్డారు . వారితో పాటు కమలమ్మ కూడా ఉద్యమానికి మద్దతుగా పరోక్షం పాత్ర పోషించారు. పార్టీ చీలిక అనంతరం ఈ దంపతులు సీపీఐ (ఎం) పార్టీలో చురుకైన పాత్ర పోషించారు.భర్త ఆకస్మిక మరణం తర్వాత కూడా కమలమ్మ ధైర్యంగా కుటుంబాన్ని నడిపి, వ్యవసాయం సాగిస్తూ, పార్టీ కార్యాచరణలకు సహకరించారు. వారి ఉద్యమ భాగస్వామ్యాన్ని గుర్తించి సిపిఐ (ఎమ్) పెద్దలు కమలమ్మ కు స్వతంత్ర సైనిక సమ్మాన్ పెన్షన్ పథకం కింద స్వాతంత్ర్య సమరయోధులు పెన్షన్ వచ్చేలా సహకరించారు.. కొండకింది కమలమ్మ శరీరదానం ఇతరులకు ఆదర్శం.

# విద్యార్థుల ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



**మొదటి పేజీ తరువాయి :**ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన,అందుతున్న వైద్య సేవలు ,విద్యా బోధన వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్రైమరీ పాఠశాలలోని గోడపై కలర్స్‌లతో ఉన్న వివిధ రకాల ఆర్ట్‌లను పరిశీలించి,పిల్లతో ముఖాముఖిగా ముచ్చటిం చారు. ఉన్నత పాఠశాలలను సందర్శించి సబ్జెక్టులలోగల సిలబస్ పూర్తిగా అయ్యాయా, లేదా అడిగితెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి,సబ్జెక్టులపై ఏకాగ్రత ఉంచి, ప్రతి ఒక్కరు ఉత్తీర్ణులు అయ్యేవిధంగా కష్టపడాలని పిల్లలకు ఆమె ఉద్బోధించారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లోకూడా రాణించేవిధంగా అవసరమైన తర్ఫీదు ఇప్పించి,వివిధ క్రీడల్లో రాణించుటలకు తోడ్పాటును అందించి ప్రొత్సహించాలని ఆమె ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, హెచ్.ఎం.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో నిర్భాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన విఠల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో 600 మంది నిర్భాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని కౌటికె విఠల్ నిర్వహించారు. సీల్వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు జన్మదినోత్సవం సందర్భంగా విఠల్ ఆధ్వర్యంలో,, చౌటుప్పల్ సమీపంలోని పుణ్యలింగేశ్వర స్వామి దేవాలయం పక్కన ఉన్న అనాధ ఆశ్రమంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జీవిత బీమా సంస్థ చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ హాజరై, రిబ్బన్ కటింగ్ చేసి అన్నప్రసాదం ప్రారంభించారు. స్థానిక జీవిత బీమా ఏజెంట్లు, ముఖ్యంగా లియాఫీ అధ్యక్షులు సైదులు తన తోటి నాయకులతో కలిసి హాజరై, ఆలిండియా నెంబర్ వన్ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ అయిన కౌటికె విఠల్ ను బొకేతో సత్కరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ, 40 ఏళ్ల సేవా చరిత్రలో పాలసీదారుడి జన్మదినాన్ని ఇలాగే అనాధలకు అన్నదానంగా జరుపుకోవడం ఎక్కడా చూడలేదు. ఇది ఇన్సూరెన్స్ రంగంలోనే తొలి ఘట్టం" అని అభినందించారు. అలాగే, "విఠల్ వద్ద ఇన్సూరెన్స్ తీసుకున్న ప్రతి పాలసీదారు సంతోషంగా, ఆరోగ్యంగా 100 సంవత్సరాలు జీవించాలి అనే తపన ఆయనలో ఉంది. ఇది నిజంగా ప్రశంసనీయం" అని తెలిపారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ "నా పాలసీ దారులందరూ యోగక్షేమాలతో, రోగరహితంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలని ప్రతిరోజూ భగవంతుణ్ణి ప్రార్థిస్తుంటాను. అధిక ప్రీమియం కలిగిన పాలసీదారుల జన్మదినోత్సవాలను సేవా కార్యక్రమాల రూపంలో జరపడం నాకు ఆనందాన్ని ఇస్తుంది. భవిష్యత్తులో కూడా వారు అభివృద్ధి చెందుతూ మరిన్ని పాలసీలు చేస్తూ మా సేవలకు తోడ్పడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విఠల్ సతీమణి కౌటికె కావ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఎర్రవల్లి వాసుదేవరావు గురుస్వామి ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవ స్థానంలో ఆలయ చైర్మన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం అయ్యప్ప స్వాములకు బిక్షను ఎర్రవల్లి వాసుదేవరావు గురుస్వామి సమర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి స్వయంగా కార్యక్రమంలో పాల్గొని, వాసుదేవరావు స్వామితో కలిసి అయ్యప్ప భక్తులకు బిక్ష సమర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ "శ్రీ అయ్యప్ప స్వామివారిపై ఉన్న భక్తి, ఆరాధనతో వారి కోరిక మేరకు ఈరోజు బిక్ష సమర్పించే భాగ్యాన్ని వాసుదేవరావు పొందార నీ ఈ సేవ ద్వారా స్వామివారి కృపాకటాక్షాలు వారికి వారి కుటుంబానికి లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

# రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో గత అనేక సంవత్సరాలుగా దాదాపు 17,514 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని ఈ ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వలన అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం నరసింహ అన్నారు. గురువారం ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కోటీ లోని డిహెచ్ క్యాంపస్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్కీములో దాదాపు 78 రకాల క్యాడర్ల ఉద్యోగులు పనిచేయుచుండగా వీరందరికీ కేడర్ ఫిక్సేషన్ చేసి రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం ఇవ్వాలని అన్నారు. వీరు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న అధికారుల నిర్లక్ష్యం వలన కనీస వేతనాలకు కూడా నోచుకోకుండా ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఇవ్వవలసిన ఏడు నెలల పిఆర్సి బకాయిలకై అనేక విజ్ఞప్తులు చేసిన అధికారులు చలనం లేకుండా ఉన్నదని ఉద్యోగులకు రావలసిన ఇతర సౌకర్యాలను సైతం అధికారులు సమకూర్చటం




లేదని వారు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్నటువంటి ఈ స్కీములో ఉద్యోగులకు అటు కేంద్ర ప్రభుత్వ బేసిక్ గాని ఇటు రాష్ట్ర ప్రభుత్వ బేసిక్ గాని ఇవ్వకుండా శ్రమదోపిడికి గురిచేయుచున్నారని తెలియజేశారు. అనంతరం చీఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయగా వారు స్పందించి ఈ నెల చివరిలోపు జీతాలు చెల్లించేందుకు ప్రయత్నిస్తామని ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ బాలసుబ్రమణ్యం డిప్యూటీ జనరల్ సెక్రటరీ

డి బాబు యాదవ్, జాయింట్ సెక్రెటరీ జి జ్యోతి, డిపిఓల యూనియన్ అధ్యక్షులు సిద్ధార్థ ఏఎన్ల యూనియన్ కోశాధికారి రాజేశ్వరి సురేష్ నాయక్ తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన సతీష్ రెడ్డి, దేశాల్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ కుమార్ నియమితులయ్యారు. కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జశ్వంత్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మగ్దుమ్ , రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బిర్లా ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ కొత్త కేంద్రం ప్రారంభం - ఫెర్టిలిటీ సంరక్షణలో నూతన అధ్యాయం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సీకే బిర్లా గ్రూప్‌కు చెందిన, వేగంగా విస్తరిస్తున్న దేశ ప్రముఖ ఫెర్టిలిటీ నెట్‌వర్క్ బిర్లా ఫెర్టిలిటీ %ఒ% ఐవిఎఫ్ , హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో తమ రెండో కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించింది. పారదర్శకత, నైతికత, క్లినికల్ ఎక్సలెన్స్‌లకు ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తున్న ఈ సంస్థ కొత్త కేంద్రంతో నగరంలో ఫెర్టిలిటీ సంరక్షణకు మరింత చేరువవుతోంది. ఈ కేంద్రాన్ని బిర్లా ఫెర్టిలిటీ %ఒ% ఐవిఎఫ్ సీఈఓ అభిషేక్ అగర్వాల్, గచ్చిబౌలి మరియు బంజారాహిల్స్ కేంద్రాల సీనియర్ నిపుణులతో కలిసి ప్రారంభించారు. తప్పు జీవనశైలి, ఒత్తిడి, ఆలస్యమైన కుటుంబ ప్రణాళిక వంటి కారణాలతో దేశంలో ప్రతి ఆరుగురు దంపతుల్లో ఒకరు వంధ్యత్వ సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో అంతర్జాతీయ వైద్య ప్రమాణాలతో, ఆధునిక సాంకేతికతతో, పారదర్శక ధరలతో సేవలను అందించడం బిర్లా ఫెర్టిలిటీ %ఒ ×ఎఖీ% ప్రత్యేకత. ఇప్పటికే బెంగళూరు, కేరళలో ప్రజల నమ్మకం సంపాదించిన ఈ బ్రాండ్, హైదరాబాద్‌లో మరింత బలపడుతోంది. సీఈఓ అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ"మా లక్ష్యం శాస్త్రీయ సంరక్షణను ప్రతి ఒక్కరి దిశగా తీసుకెళ్లడం. మా సేవలు డేటా ఆధారంగా, నిపుణుల పర్యవేక్షణలో, పారదర్శక వివరణలతో అందించబడతాయి. రోగులు ఎక్కడ ఉన్నాభరోసా కలిగించే, సరసమైన ఫెర్టిలిటీ సేవలను అందించడానికి మా కట్టుబాటు నిలకడగా కొనసాగుతుంది." అన్నారు. బంజారాహిల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ అలిమిలేటి ఝాన్సీ రాణి మాట్లాడుతూ "ఫెర్టిలిటీ చికిత్సపై ఉన్న అపోహలు, భయాలు ఇంకా చాలామందిని వెనక్కి నెడుతున్నాయి. మొదటి కన్సల్టేషన్ నుంచే పారదర్శకంగా వివరించి, రోగులకు నమ్మకం కల్పించడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి దశలో మార్గనిర్దేశం చేస్తూ, వారు ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకునేలా చేస్తాం." అన్నారు. గచ్చిబౌలి సెంటర్ హెడ్ డాక్టర్ స్పందన నూతక్కి మాట్లాడుతూ "ఐటీ, కార్పొరేట్ రంగాల్లో పనిచేసే యువతలో ఒత్తిడి, పని గంటలు ఎక్కువగా ఉండటం వల్ల ఫెర్టిలిటీ ఆందోళనలు పెరుగుతున్నాయి. ఎగ్ ఫ్రీజింగ్, ఫెర్టిలిటీ అసెస్‌మెంట్స్ వంటి నివారణ పద్ధతులపై ఆసక్తి పెరుగుతోంది. గచ్చిబౌలి కేంద్రంలో ఆధునిక వైద్య నైపుణ్యాన్ని పారదర్శకతతో కలిపి, తల్లిదండ్రులుగా మారే ప్రయాణాన్ని సులభతరం చేస్తున్నాం." అన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATH NAGAR.**
**O.S. No. 1018 of 2025**

**Between :**
(1). Smt.PUSULURI NIRMALA, W/o.Late. PUSULURI RAMU, aged about 51 years, Occ: House wife,
(2). Kum.PUSULURI RAMYASRI, D/o. Late.PUSULURI RAMU, aged about 27 years, Occ: House Hold, Both are R/o.Plot No.13, Laxma Reddy Palem, Near Maytri Kuteer, Pedda Amberpet, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State-501 505.
**... Plaintiffs**
**AND**
(1). THE TAHSILDAR, HAYATH NAGAR MANDAL,Ranga Reddy District,Telangana State-501 505.
(2). ALL CONCERNED
**...Defendants**

**TO ALL CONCERNED**
Please take notice that the above suit filed by the Plaintiffs for DECLARATION OF LEGAL HEIRS that the Plaintiffs are LEGAL HEIRS/SURVIVING LEGAL REPRESENTATIVES of the Deceased Late Sri. PUSULURI RAMU, S/o.Late. Sri. PUSULURI VENKATA SWAMY. who was expired/died on 13-09-2025. The above suit is posted to 19-12-2025 for your appearance. If any person or persons having any objections in respect of the above said claim, are hereby directed to appear either in person or through pleader with defense if any at 10-30 a.m on the above said date 19-12-2025 before the above said Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**P.P.RAJU & ASSOCIATES**
Advocates
LIGH-489, H.B Colony,
Moula-Ali, Hyderabad-500 040.
**Cell No.9866456223**
COUNSEL FOR THE PLAINTIFFS.

**IN THE COURT OF THE MVACT CUM II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD**
O.P.No. : 464 of 2024
Between::
P.Suvartha and Others ...Petitioner
AND
B.Madhu and Others
...Respondents
To,
Res-No.3:
Chenchugari Bhaskar S/0 Eswaraiah, Aged 33 Years, Occ: Driver, R/0.4-25, SC.Colony, Deebbaguntla Gospadu Mandal, Kurnool District.
Please take notice that the above petitioner had filed the case for grant of compensation for death of by name Paradesi Bangaraiah in a motor vehicle accident which occurred on 10-09-2023 under the limits of P.S.Mahanandi.
The above case is posted to 11-12-2025 at for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.
(BY ORDER OF THE COURT)
**K. ANAND REDDY**
**D.VENKAT RAMANA ,**
ADVOCATES
Office:Flat No.212, Jamuna Towers, opp:Yashoda Hospital, Malakpet, Hyderabad-500036.
Cell:9848052455, 9848051707
Counsels for the petitioners

# సిపిఐ బస్సు ప్రచార జాతకు ఘన స్వాగతం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బస్సు ప్రచార జాత కు మల్కాజిగిరి నియోజక వర్గం లో ఘన స్వాగతం లభించింది.బాసర నుండి ఖమ్మం బహిరంగ సభ వరకు బయలు దేరిన బస్సు ప్రచార జాత వివిధ జిల్లాలు తిరుగు తూ గురువారం యాప్రాల్ కు చేరుకుంది. ఈ బస్సు ప్రచార జాతకు స్థానికంగా సీపీఐ శ్రేణు ల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మండల సిపిఐ నాయకులు, జిల్లా సమితి సభ్యుడు సిహెచ్ దశరథ్, మండల కార్యదర్శి యాదయ్య గౌడ్, జిల్లా సమితి సభ్యులు కాసర్ల నాగరాజు, ఏ. అశోక్, బి.యాదగిరి, ఎస్ కే.అజీజ్, సయ్యద్ యూసఫ్, జే.వెంకటరమణ, రొయ్యల గిరిజ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార జాతలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వీఎస్ బోస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలిఉల్లా ఖాద్రి రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి జీడి నరేంద్ర ప్రసాద్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. ఉప్పలయ్య, కళాబృందంతో పాటు సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు

# ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్‌కు ఘన సత్కారం

## కూకట్‌పల్లి నేతల మర్యాదపూర్వక భేటీ శుభాకాంక్షలు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ్ కుమార్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజేఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మాకదూమ్, రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవం

## పాఠశాల విధ్యార్థులకు బిస్కెటు పంపిణీ చేసిన శంకర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః చిన్నారులు ఎదగడానికి వారి హక్కులు ఎంతో ముఖ్యమైనవని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ అన్నారు. భావవ్యక్తీకరణ, చదువు, స్వేచ్ఛ, హక్కులను ప్రభుత్వం పకడ్బందిగా అమలు చేయాలని కోరారు. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఆరవ తరగతి పిల్లలకు హక్కుల గురించి బోధించారు. వారికి బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దుర్గాలత, ఉపాధ్యాయులు నాగార్జున, లక్ష్మి, సామాజిక కార్యకర్తలు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలి

## ఏఐసిసి కో ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపుర్, మేజర్ న్యూస్ : మార్గశిర అమావాస్య ను పురస్కరించుకుని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ( %ూ×జజ%)కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ట్రస్టీ బోర్డు మెంబర్స్ %జ%.సత్యనారాయణ , సురేష్ వర్మ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ఘనం గా సన్మానించారు. ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయ ప్రలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని అమ్మ వారిని కోరినట్లు అన్నారు.ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత అన్నారు. కార్యక్రమములో నవీన్,నాగరాజు, రంగాచారి స్వామి తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంలో అత్యుత్తమ సేవలందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ , ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పటిల్ లకు అభినందనలు తెలియజేసిన లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. ఇరువురి సవ్యమైన ప్రణాళిక, సమన్వయం, బాధ్యతాయుతమైన విధానంతో మొత్తం ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ లేకుండా అత్యంత సమర్థవంతంగా, శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో ముగిశాయని అన్నారు. జిహెచ్ఎంసి బృందం చూపిన నిబద్ధత, నిర్వహణ, వృత్తి నైపుణ్యం నిజంగా ప్రశంసనీయమైనవనీ కొనియాడారు....

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# టి.జి.టి.ఏ. హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎం. ప్రేమ్‌కుమార్–జిల్లా కార్యదర్శి బాలశంకర్‌లు ఎన్నిక





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహశిల్దార్స్ అసోసియేషన్ (టిజీటీఏ) హైదరాబాద్ జిల్లాకు జరిగిన ఎన్నికల్లో జిల్లా నూతన అధ్యక్షులుగా ఖైరతాబాద్ మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,జిల్లా కార్యదర్శిగా బహదూర్‌పురా మండల తహసిల్దార్ బాలశంకర్ ఎన్నికైన నేపథ్యంలో గురువారం నూతనంగా ఎన్నికైన ఎం. ప్రేమ్‌కుమార్‌ను, బాలశంకర్‌లనుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తహసిల్దార్స్ అసోసియే షన్ ఆదేశాలమేరకు తు.చ.తప్పకుండా తమవంతు అసోసియేషన్‌కు విధిగా సేవలు అందిస్తానని,తమను అసోసియేషన్ జిల్లాకు అధ్యక్షులుగా,జిల్లా కార్యదర్శిగా ఏన్నుకోవడంలో ఎంతో సహకారం అందించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకలకు,రాష్ట్ర కార్యవర్గానికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

## భారత రాష్ట్రపతి రాకను నేపథ్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వివిధ రాష్ట్రాల స్టాల్స్‌ల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముగారు రెండు రోజుల పర్యటన నిమిత్తం నగరానికి విచ్చేస్తున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాంలతోకల్సి బొల్లారంలోని రాష్ట్ర పతి నిలయంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్ళ ఏర్పాట్ల పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు.

# బహుమతి ప్రదానం!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః మహతి,రాజు,జోసెఫ్‌భువన చంద్ర,తిరుమల, హరిష్మ,కవిత,నందిని,నీహారిక...తదితర యువతీయువకులు సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలిచారు. 38వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఈ పోటీలు సిటీసెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు. విజేతలకు బహుమతులను ,నగదు బహుమతులను ప్రదానం చేసారు. ఛైర్మెన్ కే.ఉపేం దర్‌రెడ్డి , అదనపు కలెక్టర్ పలని కదిరవన్, కార్యదర్శి పి.పద్మజ లైబ్రేరియన్లు సుబ్బలక్ష్మి చంద్రకళ, ప్రతిభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాల నిర్వహణపై ఛైర్మెన్ కాస్తా అసంతృప్తిని వ్యక్తం చేసారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత సంస్థ పై ఉందని సూచించారు ఛైరుమ్మెన్. విద్యార్థులు జాబ్‌క్యాలెండర్ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఛైర్మెన్ స్పందిస్తూ సీఎం కేసీఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. చదువే ప్రధాన లక్ష్యంగా విద్యార్థులు చదువుకోవాలని కదిరవన్ కోరారు. ఛైర్మెన్ తో నిరుద్యోగ విద్యార్థులు ముఖాముఖి మాట్లాడారు.విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రదానం చేసారు. గిఫ్ట్‌గా ఇచ్చిన స్టడీ మెటీరియల్‌పై విద్యార్థులు అసంతృప్తి కనబర్చగా వాటిని మార్చి ఇస్తామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# అభినందన!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రందాలయ సంస్థ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు డి. సుగ్రీవ నాయక్ ప్రధాన కార్యదర్శి కే.చంద్రశేఖర్ బి.బాలాజీ షాలిని స్వర్ణ లత తదితరులు సంస్థ కార్యదర్శి పి.పద్మజ కు బర్త్ డే సందర్భంగా అభినందించారు.చిక్కడపల్లి లైబ్రరీ లో ఈ కార్యక్రమం జరిగింది.

## చెరువుల బ్యూటిఫికేషన్, బాక్స్ డ్రైనేజీ, రోడ్లు పనులకు చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి, పరిరక్షణ, బ్యూటి ఫికేషన్, బాక్స్ డ్రైనేజీ, రోడ్లు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురు వారం ఆయన, గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ, మల్కాజిగిరిలో ఏడు కాలనీల స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. మచ్చబొల్లారం డివిజన్ లో చెరు వుల పరిరక్షణ, బ్యూటి ఫికేషన్, ఏఓసీ అదనపు రోడ్లు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో సీఆర్ఎంపీ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ముఖ్యంగా బాక్స్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, ఇతర కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని ఆయన కోరా రు. దీనికి గ్రేటర్ కమిషనర్ కర్ణన్ సానుకూ లంగా స్పందించారు. త్వరలో ఆయా సమ స్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

▶▶ 2 కోట్లుతో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనులు ▶▶ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ యాదగిరి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి జిహెచ్ఎంసి, జలమండలి, కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 12 లో సరైన డ్రైనేజీ అవుట్‌లెట్ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూర్తిగా ముంపుకు గురై వరద నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పరిష్కారంగా, పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలం మరియు పార్క్ స్థలం ద్వారా డ్రైనేజీ లైన్ తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. ల్యాండ్ ఓనర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చాను. ఇట్టి బాక్స్ డ్రైన్స్ పనులు సకాలంలో పూర్తి అయితే వరదముంపు నుండి పూర్తి విముక్తి లభిస్తుంది అని తెలిపారు. దానికి కాలనీవాసులు అధికారులకు తమ సహాయ,సహకారాలు అందించి అభివృద్ధిలో మీ యొక్క తోడ్పాటు అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోరెడ్డి రవీందర్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, శ్రీనివాస్ నాయుడు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుమిత్ సింగ్, యాదగిరి నగర్ కాలనీవాసులు బక్కప్ప, కృష్ణారెడ్డి, యాదయ్య గౌడ్, దామోదర్ రెడ్డి, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్‌లో దేశంలో తొలి అమ్వియా ఎడ్జ్ సి ఆర్ టీపి క్యూ పి ఇంప్లాంటేషన్

### కార్డియాక్ కేర్‌లో మరో ముందడుగు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ కార్డియాక్ రంగంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ మరో కీలక మైలురాయిని సాధించింది. దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక తరం అమ్వియా ఎడ్జ్ సిఆర్టీపి క్యూ పి కార్డియాక్ రిథమ్ పేసింగ్ డివైస్‌ను విజయవంతంగా ఇంప్లాంట్ చేశారు. ఈ పరికరంలో ఉన్న ఆటో–ఎంఆర్ఐ సాంకేతికత, ఫిజియోలాజికల్ పేసింగ్ పరంగా అభివృద్ధి సాధించింది. ఈ నిర్దిష్ట ఇంప్లాంటేషన్‌ను, శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ చైర్మన్, చీఫ్ కార్డియాలజిస్టు ఎలెక్ట్రోఫిజియాలజిస్టు ప్రొఫెసర్డా. వి.ఎస్. రామచంద్ర, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. శ్రవణ్ పెరవాలి, డా. నీలేశ్ చైతన్య రెడ్డి ఎన్ను అనుభవజ్ఞులైన కార్డియాక్ టిమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డివైస్ విశేషాలు: ఆటో–ఎంఆర్ఐ టెక్నాలజీ సహాయంతో ఎటువంటి ప్రత్యేక ప్రోగ్రామింగ్ అవసరం లేకుండా 24/7 ఎంఆర్ఐ సేఫ్టీ కల్పిస్తోంది. దీని వల్ల హృదయ సంబంధిత డివైస్‌పై ఆధారపడే రోగులకు మరింత సౌకర్యం లభిస్తుంది. లెఫ్ట్ బండిల్ బ్రాంచ్ ఏరియా పేసింగ్ లాంటి ఆధునిక ఫిజియోలాజికల్ పేసింగ్ సపోర్ట్ అందిస్తుంది. ఈ విధంగా ప్రకృతిసిద్ధమైన హృదయ రిథమ్‌ను పునరుద్ధరించడంపై దృష్టి సారించింది. యాంత్రిక అభివృద్ధి చెందిన అల్గారిథమ్స్ ద్వారా అరిత్మియా (హృదయ స్పందనలో అసమతుల్యత) తగ్గించి, చికిత్స ఫలితాలు మెరుగుపడేలా తోడ్పడుతుంది. ఈ సందర్భంగా డా. వి.ఎస్. రామచంద్ర మాట్లాడుతూ, "ఆటో–ఎంఆర్ఐ ఉన్నత సదుపాయంతో రోగులకు వ్యక్తిగత, సురక్షిత కార్డియాక్ థెరపీ అందించగలగడం వారికి




దీర్ఘకాలం ఉపయోగపడుతుంది. ఇది రోగులకు మరింత సౌకర్యాన్ని, డాక్టర్లకు క్లినికల్ కారూత్యాన్ని ఇస్తుంది" అని వివరించారు. ఈ విజయవంతమైన అమ్వియా ఎడ్జ్ సిఆర్ టీపి క్యూపి ఇంప్లాంటేషన్ తో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్, ఆధునిక కార్డియాక్ టెక్నాలజీ, ఎలెక్ట్రోఫిజియాలజీ రంగాల్లో తన ప్రత్యేకతను చాటుకుంది. తాజా వైద్య సాంకేతికతను సమృద్ధిగా ప్రవేశపెట్టడం ద్వారా సంస్థ, దేశవ్యాప్తంగా పలువురు రోగులకు మెరుగైన కార్డియాక్ చికిత్స అందించడానికి కట్టుబడి ఉంది.

## సీతాఫలమండి క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే పద్మారావును కలిసిన నూతన మారేడుపల్లి ఎమ్మార్వో



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తహసిల్దార్ కార్యాలయం సేవలను నిరంతరం ప్రజలకు అందుబాటులో నిలపాలని, పేదల సమస్యలను వెన్వెంటనే పరిష్కరించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సూచించారు. మారేడుపల్లి నూతన తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అస్మతుల్లా ఖాన్ గురువారం సీతాఫలమండిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పద్మారావు గౌడ్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఏ ప్రలోభాలు, వత్తిళ్లకు తలొగ్గకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. పేద ప్రజల సమస్యలు వెన్వెంటనే పరిష్కరించాలని సూచించారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి దేవి నూతన ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల విరాళం...

### దివంగత నేత మాధవరం పద్మారావు కుమారుడు మాధవరం శ్రీనాథ్ రావు అందజేత...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలో నిర్మాణం లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి దేవి నూతన ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి వాస్తవ్యులు దివంగత మాధవరం పద్మారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాధవరం శ్రీనాథ్ రావు నూతన ఆలయ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను చెక్కు రూపంలో ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ...దైవ సేవలో భాగస్వామ్యం కావడం గొప్ప పుణ్యమనీ మాధవరం శ్రీనాథ్ కుటుంబం చేసిన ఈ మహత్తర విరాళం ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందనీ భక్తుల సహకారంతో దేవాలయాన్ని మరింత వైభవంగా రూపుదిద్దే దిశగా కృషి కొనసాగిస్తున్నాం అని అన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులు సాఫల్యంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు రాజేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవ పూజ కార్యక్రమం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి మధురానగర్ కాలనీలో కార్తీకమాసం సందర్భంగా బౌద్ధనగర్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక దీపోత్సవ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజలో స్థానిక మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

### చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్‌ను కలిసిన అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ,విజయ్ సేనా రెడ్డి, ముత్యాలు,గంట శేఖర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు లింగాల దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పిసిసి ప్రచార కమిటీ మెంబెర్, ఎల్‌బి నగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి జగన్ యాదవ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తదితరులు హైదరాబాద్, మేజర్‌న్యూస్:

సూర్య
www.suryaa.com
శుక్రవారం
21 నవంబర్ 2025

# టెక్నాలజీతో మైనింగ్ రంగంలో మరింత ఉత్పత్తిని పెంచవచ్చు

## ఎస్కీ లో మైనింగ్‌పై మూడు రోజుల జాతీయ సదస్సులో వక్తలు



హైదరాబాద్ మేనేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):విశాలమైన ఈ విశ్వంలో అపారమైన ఖనిజ సంపద కలిగి ఉండటం ప్రకృతి మనకిచ్చిన వర ప్రసాదమన్నారు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హరి సర్వోత్తమన్. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో గురువారం నుండి ప్రారంభమైన మూడు రోజుల మైనింగ్ జాతీయ సదస్సు "ఆపరేషనల్ ఎక్సెలెన్స్ ఇన్ మైన్స్ త్రూ ఇన్నోవేటివ్ టెక్నాలజీ" ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్రను పోషిస్తున్నపరిశ్రమల రంగానికి ఖనిజాలు మూల సంపదని, గుండుపిన్ను తయారీ నుండి రాకెట్ ప్రయోగాల వరకు ఖనిజ సంపద అవసరమన్నారు. గ్లోబల్ పోటీని ఎదుర్కోవాలంటే మైనింగ్ రంగంలో ఇంకా ప్రపంచ స్థాయి టెక్నాలజీలు, నూతన ఆవిష్కరణలు అవసర%శీ% ఉందని, ఆపరేషనల్ ఎక్సలెన్స్ ద్వారా వృథా తగ్గిపోయి ఉత్పాదకత, కార్మికుల భద్రత పెరుగుతుందని డాక్టర్ హరి సర్వోత్తమన్ అన్నారు గౌరవ అతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ... మైనింగ్ రంగం ప్రపంచవ్యాప్తంగా ఆటోమేషన్, డిజిటలైజేషన్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ వైపు వేగంగా పయనిస్తున్నదన్నారు ఆటోమేషన్, రోబోటిక్స్, రియల్ టైం మానిటరింగ్ సిస్టమ్స్, డేటా అనలిటిక్స్, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ తదితర ఆధునిక టెక్నాలజీలు ద్వారా దేశ ఆర్థిక పురోగతిలో మైనింగ్ రంగం ప్రధానపాత్రను పోషిస్తున్నదన్నారు. ఎన్ఐటి, సురత్కాల్ లో సివిల్ ఇంజనీరింగ్ హెడ్ గా పనిచేసిన డాక్టర్ డి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జాతీయ వేదికలు ఇంజనీరింగ్ ప్రముఖులను కలుపుతుందన్నారు. అకాడెమియా, పరిశ్రమలు, ప్రభుత్వ వర్గాలందరూ తమ ఆలోచనలను పంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఖనిజాలు పరిశ్రమల వెన్నెముకగా అభివర్ధిస్తూ, మైనింగ్ ప్రొఫెషనల్స్, ఇంజనీర్లు, భద్రతాధికారులు, పాలసీ మేకర్లు పాల్గొంటున్న ఈ జాతీయ సదస్సు స్మార్ట్ మైనింగ్ పరిష్కారాల అమలు, ప్రమాదాల తగ్గింపు, వనరుల నిర్వహణ ఆప్టిమైజేషన్ వంటి అంశాలపై చర్చిస్తుందన్నారు ఎస్కీ మైనింగ్ హెడ్ కే.జె.అమరనాథ్ మాట్లాడుతూ... భారత మైనింగ్ రంగాన్ని గ్లోబల్ స్టాండర్డ్స్ వైపు తీసుకెళ్లే ఆలోచనలతోనే ఎస్కీ ఇలాంటి జాతీయ సదస్సుల ద్వారా ఒక రోడ్‌మ్యాప్ తయారుచేస్తున్నామన్నారు. ఈ జాతీయ సదస్సుకు సంబంధి%శీ%చిన అంశంపై ప్రముఖుల పరిశోధనాత్మకమైన వ్యాసాలతో సావనీర్ ను రూపొందించామని, సదస్సు లో జరిగే డిబేట్స్ ప్రతిపాదనలు కోల్ ఇండియా, నేషనల్ మినరల్ డెవలప్ మెంట్, సింగరేణి తో పాటుగా ప్రముఖ ప్రభుత్వ, ప్రయివేట్ ఇంజనీరింగ్ పరిశ్రమలకు పంపిస్తామన్నారు. సదస్సులో కోల్ ఇండియా, సింగరేణి, ఎన్.టి.పీ.సి, వెన్నార్ కనుస్ట్రక్షన్ , జి.టి.ఎస్ మైనింగ్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో పాటుగా యూనివర్సిటీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. మైనింగ్ ఫ్యాకల్టీ ఎల్. కృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ కే. సత్యలక్ష్మి సదస్సు నిర్వహణ పర్యవేక్షించారు

# కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి చొరవతో ఆర్ సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కృషి, ప్రత్యేక శ్రద్ధ, చొరవతో గురువారం డివిజన్ పరిధిలోని జెకె కాలనీలో ఎట్టకేలకు ఆర్ సీసీ పైప్ లైన్ పనులకు మోక్షం లభించింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే జేకే కాలనీ వరదముంపుకు గురి అవుతుందని, అక్కడి ప్రజల విన్నపం మేరకు తాను కాలనీలో పర్యటించి సమస్యను అర్థం చేసుకుని ఈ సమస్య పరిష్కారానికి ఆర్ సీసీ పైప్ లైన్ వేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కు ప్రతి పాదనలు పంపానని చెప్పారు. తన వినతి మేరకు రూ 80 లక్షలు బడ్జెట్ శాంక్షన్ కావ డంతో ఆర్ సీసీ పైప్ లైన్ పనులను గత రెండు నెలల క్రితమే తాను శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అయితే నెలలు గడుస్తున్నా ఈ పనులు ప్రారంభం కాక పోవ డంతో మరో మారు ఈ సమస్యను తాను సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళానని ఆమె చెప్పారు. ఎట్టకే లకు ఈరోజు ఆర్ సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభం కావడంతో జేకే కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆమె తెలి పారు. ఈ పైపులైన్ పనులు పూర్తి అయితే ఈకాలనీ వాసులకు వరదనీటి ముంపు సమస్య శాశ్వతంగా దూరమవుతుందని, వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని, సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు.

# తెలంగాణ స్పీకర్‌తో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ మర్యాదపూర్వక భేటీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్ ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్పీకర్ గారితో జూబ్లీహిల్స్ నియోజకవర్గం పురోగతి, సంక్షేమ అంశాలపై చర్చించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి తమ అభినందనలు తెలియజేసి, ప్రజాసేవలో ఇదే స్ఫూర్తితో ప్రతిష్టాత్మకంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ భేటీ సందర్భంగా, వల్లాల నవీన్ యాదవ్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నవీ న్ యాదవ్ మాట్లాడుతూ, స్పీకర్ ఆశీర్వాదాలు, సూచనలు తనకు ఎంతో ప్రేరణ కలిగించాయని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి మరియు ప్రాంత అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# జల మండలి ఎండీని కలిసిన టీజీవో నాయకులు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి),: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ను గురువారం టీజీవో హైదరాబాద్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ అవా ర్డును అందుకున్న సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఆయన ఛాంబర్ లో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ లు గురువారం కలిసి జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్ర మంలో టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ కోశాధికారి రమణ, సరస్వతి, టీజీవో జలమండలి శాఖ కార్యదర్శి చంద్ర జ్యోతి, పేరయ్య, లీగల్ మెట్రాలజీ శాఖ, మల్లికార్జున్ రెడ్డి, వర్క్స్ ఆడిట్ శాఖ ఈసీ సభ్యులు టీజీవో ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నిరధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిసి,ఎస్సీ, గౌడ నిజాయితి గల ఆబ్కారి అధికారులపైన కొందరు కావలని నిరదారమైన అవినీతి ఆరోపణలు చేయడం, ఏసిబి అధికారులకు కంప్లైంట్ చేసి మానసికంగా హింసించడాన్నీ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామని వ్యవస్థా పక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు.ఆధారాలు లేని నిరదారమైన ఆరోపణలతో పేపర్ స్టేట్మెంట్ ఇచ్చి, గౌరవప్రధంగా ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులపై ఆరోపణలు చేసి మానసికంగా హింసించడం తగదని హితవు పలికారు.కావాలని కొంత మంది చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# వనస్థలిపురంలో గోపూజా కార్యక్రమం

## విశషంగా హాజరైన భక్తులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కార్తీక మాసం చివరి రోజున ప్రతి నెల నిర్వహించే గోపూజ కార్యక్రమం పండితులు కుశల్ కాంత్ వర్మ ఆధ్వర్యంలో శారదానగర్‌లోను, రవి శర్మ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహించారు. విశేషంగా హాజరైన భక్తులు భక్తి శ్రద్దలతో గోమాతకు పూజలు నిర్వహించారు. భక్తులు గోత్ర నామాలతో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించి గోశాలకు గ్రాసం కూడా అందజేశారని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు.

## ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారిని సత్కరించిన జలమండలి ఎండీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలికి జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణను ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ లు ఎండీ ఛాంబర్ లో సత్కరించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ ఓ ఆర్ ఆర్ పరిధిలో ఇంకుడు గుంతలు నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించారని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జలమండలి డైరెక్టర్లు సుదర్శన్, టీవీ శ్రీధర్, వినోద్ భార్గవ, సీవివో గ్యానేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్,ఆశ్రిత, శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. సంరక్షణ, రక్షణ, అవసరమైన పిల్లల హక్కులు,శ్రేయస్సు సమగ్ర అభివృద్ధిఅంశాలపై చర్చించారు. భరోసా డీసీపీ లావణ్యానాయక్, తూర్పు జోన్ అదనపు డిసిపి నర్సయ్య, హైదరాబాద్ బాలల సంక్షేమ కమిటీ సీడబ్ల్యుసి నుండి ప్రమోధ,నబి, కార్మికశాఖా అధికారిణి నీలిమా కృష్ణమూర్తి ,సుబ్బరాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శివరాణి పాల్గొన్నారు. బాలల్లో మంచి ప్రతిభ ఉందని నీలిమా కృష్ణమూర్తి అన్నారు. బాలల హక్కుల పై బాలలకు అవగాహన అవసరం అన్నారు.జీవించే హక్కు బాలలకు ఉందన్నారు.పిల్లల సంరక్షణ చేస్తున్న షెల్టర్ హోమ్స్,ఎన్జీవోలను ఆమె అభినందించారు.

# సంకేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

## కస్తూర్బా హై స్కూల్ రసూల్‌పురలో ఆరోగ్యంపై అవగాహనతో కూడిన వైద్య శిబిరం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సంకేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా హై స్కూల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సంకేత ఫౌండేషన్ చైర్పర్సన్ లలిత కామేశ్వరి, సహ వ్యవస్థాపకులు అశోక్ కుమార్ నేతృత్వం వహించారు.ఈ శిబిరం ఐకానిక్ ఫౌండేషన్, సుహార్ద్ ఫౌండేషన్,సంస్థల సహకారంతో నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హైదరాబాద్ చాయ్ అడ్డా వ్యవస్థాపకులు అభినవ్ సర్దార్, ప్రత్యేక అతిథిగా మిసెస్ ఇండియా యూనివర్స్ ఇంటర్నేషనల్ 2025, తెలంగాణ 2025 విజేత ప్రియాంక తారే హాజరయ్యారు. ఈ క్యాంప్ లో జనరల్ ఫిజిషియన్, ఆప్తమాలజిస్ట్, పీడియాట్రిషన్, డెంటిస్ట్, గైనకాలజిస్ట్ లాంటి అనేక విభాగాల వైద్యులు పాల్గొన్నారు. క్యాంప్‌లో కంటి పరీక్షలు, చశ్మాల పంపిణీ, సానిటరీ ప్యాడ్లు, ఇతర అవసరమైన మందుల పంపిణీ జరిగింది. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై, పీరియడ్స్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రతి వ్యక్తికి అవసరమైన గైనకాలజికల్ అవగాహనపై విశేషంగా చర్చించబడింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్పర్సన్ లలిత కామేశ్వరి మాట్లాడుతూ "సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలనే సంకల్పంతో సంకేత ఫౌండేషన్ ముందుకు సాగుతోందన్నారు. మహిళల ఆరోగ్యంపై, ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం సమాజ అభివృద్ధికి కీలకం" అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది లబ్ధిపొందారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్యాంప్‌ను విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా యోచన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం, పార్టీ ఫిరాయింపుల చట్టం కింద ఆయనపై అనర్హత వేటు తప్పదని వస్తున్న ఆందోళనలే.రాజీనామా వెనుక కారణాలు: అనర్హత వేటు ఆందోళన: దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేశారు. ఇది పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించడంగా పరిగణించబడుతోంది. దీర్ఘకాలిక నష్టం నివారణ: అనర్హత వేటు పడితే, ఆయన తిరిగి ఆరేళ్ల వరకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉండదు. అనర్హత వేటు పడకముందే రాజీనామా చేస్తే ఈ ఆరేళ్ల నిషేధం నుంచి తప్పించుకోవచ్చనే యోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు హెచ్చరిక: ఇటీవల సుప్రీంకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను గట్టిగా హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ త్వరలోనే దీనిపై నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. దానం నాగేందర్ విషయంలో ఇతర పార్టీ మారిన ఎమ్మెల్యేల మాదిరిగా తప్పించుకునే అవకాశాలు లేవని తెలుస్తోంది. న్యాయ నిపుణుల సలహా:రాజీనామా చేయడం మంచిదనే అంశంపై న్యాయ నిపుణులు దానం నాగేందర్‌కు గట్టిగా సూచించినట్లు తెలిసింది. ముఖ్యంగా, ఈ రెండు రోజుల్లోనే రాజీనామా చేస్తేనే రాజకీయంగా మేలు జరుగుతుందని వారు సలహా ఇచ్చినట్లు సమాచారం .ప్రస్తుతం ఆయన అధిష్టానం ముఖ్యులతో కూడా ఈ విషయంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నవీన్ యాదవ్‌కు సన్మానం



రహమత్ నగర్.. మేజర్ న్యూస్.. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజం సాధించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఐక్యవేదిక కమిటీ ప్రతినిధులు నవీన్ యాదవ్ ను తన నివాసంలో గురువారం ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు వేముల యాదయ్య, గౌరవ అధ్యక్షులు దేరంగుల నరసింహ, ఉపాధ్యక్షులు గొలుసుల ఎల్లయ్య, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి ఆర్జాస్ స్టీల్ సేవలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 20 : సామాజిక సేవలో భాగంగా ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం తాడిపత్రిలో ఆరోగ్య సంరక్షణ కేంద్ర నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు సంస్థ సీఈఓ పసుపులేటి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవలే తాడిపత్రి మున్సిపాలిటీ లో చేపట్టనున్న ఆరోగ్య కేంద్రాన్ని మున్సిపాలిటీ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తామన్నారు. పబ్లిక్ హెల్త్ సెంటర్ ద్వారా (పి హెచ్ సి) అవుట్ పేషంట్ ( ఓపి) సేవలతో పాటు డయాగ్నస్టిక్స్, మైనర్ ఓటీ, ప్రసూతి విభాగం,ఫార్మసీ, ల్యాబ్,శానిటేషన్ బ్లాక్‌లు, సేఫ్ వాటర్, సోలార్ లైటింగ్ వంటి సదుపాయాలు కల్పిస్తామన్నారు.తద్వారా దాదాపు వెయ్యి మంది మంది పరిసర ప్రాంతాలప్రజలకు సేవలను అందిస్తామని వివరించారు. అర్జాస్ స్టీల్ సమాజ ఆరోగ్యాభివృద్ధికినిబద్ధతకు నిదర్శమన్నారు.

# 'టాస్క్' ఆధ్వర్యంలో 'సేవారత్న పురస్కారం'

**డిసెంబర్ 3 లోపు దరఖాస్తు చేసుకోండి**

**టాస్క్ రాష్ట్ర అధ్యక్షులు పి.నరసింహారావు**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్క్) ఆధ్వర్యంలో వృద్ధులకు సేవలందిం చే వారికి 'సేవారత్న పురస్కారం' అందచే యనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వయోధికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి కృషి చేస్తున్న వారు, వయోధికు లకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న వారు, వృద్ధాశ్రమాలను నిర్వహిస్తూ, నిరుపేద వయోధికులకు, సేవలు అందిస్తూ అండగా నిలుస్తున్న వారికి "తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్" తరుపున సేవారత్న పురస్కారం అందచేస్తామన్నారు. అర్హులైన వారు తమ ధరఖాస్తులను డిసెంబరు 3వ తేదీ లోపు టాస్క్ కేంద్ర కార్యాలయం చిరు నామా...ఇ.నెం.1-7-54, జె ఎస్ ఎన్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాదు - 500 007కు పంపాలని ఆయన కోరారు. ఈ అవార్డులను డిసెంబరు నెలలో తెలంగాణ ఆల్సీ సీనియర్ సిజిజన్స్ అసోసియేషన్ (టాస్క్) ఆవిర్భావ దినోత్సవం - వయోధికుల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే సమావేశంలో అందజేయనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు వెల్లడించారు.

# గీతంలో ఉల్లాసంగా కేక్ మిక్సింగ్ వేడుక



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం ఉత్సాహభరితమైన, ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది. క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో ఆతిథ్య విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం, క్రిస్మస్ యొక్క వెచ్చదనం, స్ఫూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చింది.ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ, ఆనందం, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. గీతంలో, ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆచారానికి మించి జరిగింది. ఎండిన పండ్లు, గింజలు (నట్స్), సుగంధ ద్రవ్యాలు, వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది చేతులు కలిపారు. కృతజ్ఞత, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు. 'సమాజం, భావోద్వేగం, భాగస్వామ్యం యొక్క ఆనందాన్ని ఈ వేడుక సూచిస్తుంది' అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. 'కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం. ఐక్యత, స్నేహం, పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుంద'ని ఆమె అన్నారు.ఈ కేక్ మిక్సింగ్ వేడుక ద్వారా ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించినట్టయింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, డైరెక్టర్-స్కూల్ ఆఫ్ టెక్నాలజీ %డ% డీన్-కోర్ ఇంజనీరింగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఆతిథ్య బృందంతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తంమీద ఇది వేడుకల స్ఫూర్తిని పెంచడమే గాక, ఈ సీజన్ లోనే చిరస్మణీయమైన కార్యక్రమంగా నిలిచిపోయింది.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు తిరుమల ప్రసాదాన్ని అందజేసిన కిలారి మనోహర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసన సభ్యులు వల్లాల నవీన్ యాదవ్‌ను మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారి మనోహర్ గురువారం కలిసి తిరుమల ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిలారి మనోహర్ మాట్లాడుతూ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలిసిన వారిలో బాలయ్య, చౌదరి, రజిని, వెంకటేశ్వరరావు, హరిబాబు తదితరులున్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధురాలు అదృశ్యం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మతిస్థిమితం లేని వృద్ధురాలు అదృశ్యం అయిన సంఘటన వనస్థలిపురం లో చోటు చేసుకుంది. వనస్థలిపురం టి.వి కాలనీలో నివాసం ఉండే తోటపల్లి లక్ష్మి అత్త అయిన తోటపల్లి మల్లమ్మ (70) కు మతిస్థిమితం ఉండదు. బుధవారం మధ్యాహ్నం తోటపల్లి లక్ష్మి పని మీద బయటకు వెళ్లి మధ్యాహ్నం వచ్చి చూడగా ఇంట్లో ఉండాల్సిన అత్త కనిపించలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికిన లక్ష్మి అత్త ఆచూకీ తెలియకపోవడంతో గురువారం వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపారు.

# సిపి సజ్జనార్‌ని కలిసిన నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజ కవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ గురువారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ గారిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని సిటీ పోలీస్ కమిషనర్ వి .సి . సజ్జనార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో కీలకమని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో, నగర పోలీసు శాఖ చేపడుతున్న ఆధునిక భద్రతా చర్యలు, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలు, ట్రాఫిక్ నిర్వహణలో చేస్తున్న మెరుగుదలపై ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రశంసలు అందించారు. ప్రజల రక్షణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో హైదరాబాద్ సిటీ పోలీస్ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భద్రతా చర్యల బలోపేతం, యువతలో నేర నివారణపై అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణలో ఆధునీకరణ చర్యలు, వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశం పోలీస్%-%ప్రతినిధుల సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## నాయీ బ్రాహ్మణుల సమస్యల్లో అండగా ఉంటా

### ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : నాయీ బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుతో ఉనికిని కోల్పోతున్న నాయి బ్రాహ్మణ కులవృత్తిని కాపాడాలంటూ అన్య కులస్తులు సెలూన్ల ఏర్పాటుతో సెలూన్ల నిర్వహణ కష్టంగా మారిన పరిస్తితితో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కులవృత్తుల పరిరక్షణలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. నాయి బ్రాహ్మణ సోదరులు సమస్యల పరిష్కారంలో ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు నాయి, చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్. వెంకట్ నాయి, చైర్మన్ గడ్డం రవీందర్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం పరిధిలో ఎమ్మార్వో కార్యాలయంలో బాలానగర్ ప్రాంతానికి చెందిన పెళ్లయిన ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 67 లబ్ధి దారులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు ఎంతో మానవతా దృక్పథంతో పేద ఇంటి ఆడబిడ్డకు అండగా నేనున్నానంటూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశంలో ఎక్కడా లేనటువంటి గొప్ప పథకాన్ని ప్రారంభించి నిరుపేదలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తుందని, అబద్ధపు హామీలు చెప్పి అధికారుల్లోకి వచ్చి ఒక్క



హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మందడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## అధికారులతో కలిసి పైప్ లైన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్ సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దీన్ దయాళ్ నగర్ లో పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ లో నూతనంగా చేపట్టిన పైప్ లైన్ పనులను ఆమె మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, ఏఈ మధురిమతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లా డుతూ కాలనీ ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించా రు. నాణ్యత ప్రమాణాలకనుగుణంగా సాధ్య మైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి, కాలనీ ప్రజల వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు.

## నియోజకవర్గంలో జరుగుతున్న హెచ్-సిటీ, ఎస్ఎన్‌డీపీ పనులను వేగవంతం చేయాలి

### అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న హెచ్-సిటీ ప్రాజెక్ట్స్ పనులు, ఎస్ఎన్‌డీపీ నాలాల విస్తరణ పనుల పురోగతిపై, మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీసీ ప్రశాంతి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హెచ్-సిటీ ప్రాజెక్ట్స్ ఎస్ ఎన్ డి పి విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి రూ.1606 కోట్ల నిధులు కేటాయించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంలో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచనలు చేశారు.పనులను త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలనీ,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణలు తక్షణం చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.వర్షాకాలం ముందు నాలాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.ఏ సమస్యలు వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.హెచ్-సిటీ ప్రాజెక్ట్స్ అభివృద్ధి పనులు పనులు %-% **రూ.1606 కోట్ల నిధుల వివరాలు.....** మల్టీ లెవెల్ ఫ్లైఓవర్లు / గ్రేడ్ సెపరేటర్స్ %-% రూ.837 కోట్లు నిధులతో సైబరాబాద్ కార్యాలయం నుండి గచ్చిబౌలి జంక్షన్ వరకు 215 అడుగుల రోడ్డు విస్తరణ పనులు, అంజయ్య నగర్ %-% రాంకీ టవర్స్ వరకు 150 అడుగుల రోడ్డు విస్తరణ పనులు, జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 శ్రీదేవి థియేటర్ నుండి అమీన్‌పూర్ రోడ్డు వరకు 100 ఫీట్ల విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ చౌరస్తా వరకు 6 లైన్ల బై-డైరెక్షనల్ ఫ్లైఓవర్ పనులు, లింగంపల్లి నుండి గచ్చిబౌలి వరకు 3 లైన్ల యూని-డైరెక్షనల్ అండర్‌పాస్ పనులు, రూ.124 కోట్లతో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ ఆర్ఓబి నిర్మాణం పనులు,ఎస్ఎన్‌డీపీ నాలాల విస్తరణ పనులను చేపడుతున్నారు.వర్షాకాలం సమయం లో వరద ముంపు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా మంజూరు చేసిన పనులు:ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్ట్స్ విభాగం ఈఈ నామ్యా,డీఈ హరీష్ బాబు, ఎస్ఎన్‌డీపీ ఈఈ శ్రీనాథ్ రెడ్డి,డీఈ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ట్రేడ్ లైసెన్స్‌లకు దరఖాస్తు గడువు పెంపు

- 2026 సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్ కొత్త, రెన్యూవల్ షెడ్యూల్ ప్రకటించిన జీహెచ్ఎంసీ
- జరిమానాలు లేకుండా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, కొత్త ట్రేడ్ లైసెన్స్ పొందేందుకు దరఖాస్తు చేసుకునే తుది గడువు డిసెంబర్ 20,2025




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): 2026 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు గల కాలానికి కొత్త ట్రేడ్ లైసెన్స్‌లు మరియు ఇప్పటికే ఉన్న ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యువల్ కోసం జీహెచ్ఎంసీ షెడ్యూల్ ను విడుదల చేసింది. సాధారణంగా, ట్రేడ్ లైసెన్స్ గడువు ముగియడానికి 30 రోజుల ముందు అప్లై చేయాలి. కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కారణంగా, అప్లికేషన్ చివరి తేదీని 20 రోజులపాటు పొడిగించి డిసెంబర్ 20, 2025 వరకు జరిమానా లేకుండా జీహెచ్ఎంసీ అవకాశం కల్పించింది. **సవరించిన షెడ్యూల్:** 20-12-2025 లోపు ? జరిమానా లేదు , 19-02-2026 వరకు ? 25% జరిమానా (60 రోజుల ఆలస్యం వరకు) 20-02-2026 నుండి ? 50% జరిమానా (60 రోజులకంటే ఎక్కువ ఆలస్యం), వ్యాపారులు, దుకాణాలు , సంస్థలు జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మీ సేవ లేదా జీహెచ్ఎంసీ సర్కిల్ సిటిజన్ సర్వీస్ సెంటర్లు ద్వారా నిర్ణయించిన తేదీలలోపు అప్లై చేసి జరిమానాలు పడకుండా చూసుకోవాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది


సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# సదరన్ ట్రావెల్స్ 'ట్రావెల్ హంగామా సేల్' లాంచ్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో విశ్వసనీయమైన ట్రావెల్ బ్రాండ్లలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే 'ట్రావెల్ హంగామా సేల్'ను ప్రకటించింది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్ అలపాటి మాట్లాడుతూ, దేశీయ అంతర్జాతీయ టూర్లపై ఎన్నడూలేని స్థాయి ఆఫర్లు ఈ సేలులో లభిస్తాయని తెలిపారు. కేవలం 5,000 టోకెన్ అమౌంట్‌తో టూర్ బుకింగ్ అవకాశం కల్పించడంతో పాటు, రూ.60,000 వరకూ క్యాష్‌బ్యాక్, అంతర్జాతీయ టూర్లపై ప్రత్యేక ఉచిత గిఫ్టులు, ప్రముఖ గమ్యస్థానాలపై ఎర్లీ బర్డ్ లిమిటెడ్ పీరియడ్ ఆఫర్లు, ఈఎంఐ సౌకర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత ప్రాచుర్యంలో ఉన్న యూరప్, జపాన్ చెర్రీ బ్లోసమ్, స్కాండినేవియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, దుబాయ్, యూఎస్ఏ , కెనడా వంటి అంతర్జాతీయ గమ్యస్థానాల నుంచి కాశ్మీర్, హిమాచల్, రాజస్థాన్, కేరళ, అండమాన్, చార్ ధామ్, తమిళనాడు, నార్త్ ఈస్ట్, గుజరాత్ వంటి దేశీయ టూర్ల వరకు మొత్తం 2,500కుపైగా ప్యాకేజీలు ఈ సేలులో అందుబాటులో ఉంటాయని వివరించారు.అయోధ్య, వారణాసి, కామాఖ్య వంటి ఆధ్యాత్మిక గమ్యస్థానాలకు పెరుగుతున్న ప్రజాదరణ దృష్ట్యా ప్రత్యేక మతపర్యాటక ప్యాకేజీలను కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. బడ్జెట్ ట్రావెల్స్ నుంచి హనీమూన్, గ్రూప్ టూర్లు, వెల్నెస్ రిట్రీట్స్, అడ్వెంచర్ ట్రిప్స్ వరకు ప్రతి వర్గానికీ ప్రత్యేక ఆఫర్లు ఈ సేల్లో లభిస్తాయని కృష్ణమోహన్ అలపాటి తెలిపారు.గతేడాది నిర్వహించిన 'మహా ధమాకా లక్కీ డ్రా 2024' విజేతలను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే 'మహా ధమాకా లక్కీ డ్రా 2025' లో పాల్గొనేవారికి కొత్త కారు సహా 25కుపైగా బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంటుందని వివరించారు.1970లో స్థాపించబడిన సదరన్ ట్రావెల్స్, భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన సంస్థ. న్యూఢిల్లీ, జైపూర్, విజయవాడలో 200కు పైగా గదుల హొటల్లను నిర్వహిస్తూ, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ టెంపుల్ కారిడార్‌లో భీమశంకర్ అతిథి గృహాన్ని నడుపుతోంది. త్వరలో అమరావతిలో కోర్ట్‌యార్డ్ బై మారియట్ భాగస్వామ్యంతో 176-కీ లగ్జరీ హొటల్ ప్రారంభానికి సంస్థ సిద్ధమవుతోంది.

# హెచ్‌ఆర్‌వి-మెట్రోకెమ్ వ్యూహాత్మక సిడిఎంఓ భాగస్వామ్యం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అధిక విలువగల ఎన్‌సిఈ-1 ఔషధ పదార్థాలను వేగంగా మార్కెట్లోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుని హెచ్ ఆర్ వి గ్లోబల్ లైఫ్ సైన్సెస్ (హెచ్ ఆర్ వి ఫార్మా) మరియు క్రియాశీల ఔషధ పదార్థాల తయారీలో పేరుపొందిన మెట్రోకెమ్ ఏపీఐ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య బహువ???ల వ్యూహాత్మక సిడిఎంఓ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. నియంత్రిత, అర్ధ%-%నియంత్రిత మార్కెట్ల కోసం సంక్లిష్ట ఔషధ పదార్థాల అభివృద్ధి, విస్తరణ, నాణ్యమైన తయారీ ప్రధాన లక్ష్యాలుగా ఈ ఒప్పందం కుదిరింది. హెచ్ ఆర్ వి యొక్క 50కుపైగా దేశాల్లో వ్యాపించిన వాణిజ్య నెట్‌వర్క్, డిజిటల్ వర్చువల్ ఏపీఐ వేదిక, అలాగే మెట్రోకెమ్ యొక్క లోతైన రసాయన నైపుణ్యం, విస్తరణ సామర్థ్యాలు, నాణ్యతా ప్రమాణాలు పరస్పరం కలసి పనిచేయనున్నాయి. ప్రారంభ దశలో ఐదు కీలక ప్రాజెక్టులను ఇరు సంస్థలు చేపట్టగా, భవిష్యత్తులో మరిన్ని ఔషధ పదార్థాల అభివృద్ధి ప్రణాళికలో ఉంది. ప్రపంచ నియంత్రణ సంస్థలకు సమర్పణ కోసం సంయుక్త పత్రాలు, స్థిరత్వ పరీక్షలు, ధృవీకరణ కార్యక్రమాలను కూడా కలిసి నిర్వహిస్తాయి. ఈ భాగస్వామ్యం వర్చువల్ ఆధారిత ఔషధ అభివృద్ధి వేదికను నిర్మించే హెచ్ ఆర్ వి లక్ష్యాన్ని మరింత బలపరుస్తున్నదని సిఇఒ హరి కిరణ్ చెరెడ్డి పేర్కొన్నారు. సంక్లిష్ట ఔషధ పదార్థాల అభివృద్ధిలో లోతుగా ముందుకెళ్లేందుకు ఇది అవకాశమని మెట్రోకెమ్ సిఇఒ హర్ష నందేపు అన్నారు.

# ఎఫ్డీడీఐలో 28-30 తేదీల్లో పాదరక్షల వారసత్వంపై జాతీయ సదస్సు, ప్రదర్శన

హైదరాబాద్, మేజర్ న్యూస్: పాదరక్షల వారసత్వంపై గచ్చిబౌలిలోని ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్లో(ఎఫ్డీడీఐ)లో నవంబర్ 28-30 తేదీల్లో జాతీయ సదస్సు, ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు, ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్, ఎఫ్డీడీఐ ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ ఉ.11:00 గం.లకు తెలంగాణ గవర్నర్, విష్ణుదేవ్ వర్మ ప్రారంభించే ఈ జాతీయ సదస్సులో భారతదేశ పాదరక్షల ఘన వారసత్వం, కళా సంప్రదాయలు, రూపకల్పన పరిణామం పై నిపుణులతో ప్రసంగాలు, పాదరక్షల చారిత్రక నేపథ్యంపై ప్రత్యేక ప్రదర్శన ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు, పరిశోధకులు, డిజైనర్లు, కళాకారులూ మరియు వారసత్వ ప్రేమికులు అందరూ ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని వారుకోరారు. ఎఫ్డీడీఐలో గురువారం నాడు జరిగిన సన్నాహక మరియు కాన్ఫరెన్స్ సమావేశంలో ఎఫ్డీడీఐ, హైదరాబాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డా. నరసింహుగారి తేజ్ లోహిత్ రెడ్డి, ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్, చైర్ పర్సన్ డా. తేజస్విని యార్లగడ్డ, ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈఓ, డా.ఈమని శివనాగిరెడ్డి, ఎఫ్డీడీఐ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారని నిర్వాహకులు చెప్పారు.




# యువతపైనే దేశ సంస్కృతిని పరిరక్షించే బాధ్యత

**జి. వసుంధర**




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 20: యువ కళాకారులు దేశ సాంస్కృతిక రాయబారులని ఉన్నతమైన మన దేశ సంస్కృతిని పరిరక్షించే బాధ్యత వారిపైనే ఉందని రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయంలో రాష్ట్ర భాషా సంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో నవ్య నాటక సమితి వైభవంగా నిర్వహిస్తున్న 50వ అఖిల భారత సంగీత నృత్య పోటీల ఆరవ రోజు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ% శీ%గా వసుంధర మాట్లాడుతూ .. పోటీలలో యువ కళాకారులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడానికి లభించిన ఒక అపూర్వ అవకాశంగా భావించాలని కోరారు. 1961 నుంచి జాతీయ స్థాయిలో శాస్త్రీయ, సంగీత, నృత్య పోటీలను నిర్వహిస్తూ.. యువ కళాకారులను ప్రోత్సహిస్తున్న నవ్య నాటక సమితి సాంస్కృతిక రంగ కృషి అభినందనీయమన్నారు. అనంతరం సంగీత గురువు ఎ. శ్రీదేవి యువ కళాకారులకు సలహాలు, సూచనలు చేశారు. ప్రముఖ సంగీత గురువులు కౌశిక్ కళ్యాణ్, అచ్యుత కుమారి, నారాయణ, కరి బాలాజీ లను సమితి పక్షాన సత్కరించారు. సంస్థ ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు డాక్టర్ పి. ఇందిరా హేమ సభకు స్వాగతం పలికిన సభలో సమితి అధ్యక్షులు వేమరాజు విజయ కుమార్, సింగరాజు లక్ష్మి, ఆర్.ఎన్. సుధారాణి, యు.హెచ్. సత్యవాణి, చివుకుల లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు. సభకు ముందు కర్ణాటక సంగీతం వీణ, వయోలిన్ జూనియర్ విభాగం లో పోటీలను నిర్వహించారు.

## క్రాంప్టన్ అమియో ఎయిర్‌ఫ్రైయర్లు మార్కెట్లోకి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆరోగ్యకరమైన ఆహారాన్ని రుచికరంగా, సులభంగా మార్చేందుకు క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మార్కెట్లోకి కొత్త అమియో ఎయిర్‌ఫ్రైయర్ సిరీస్‌ను విడుదల చేసింది. అధిక నూనెతో వంట చేయాల్సిన రోజుల్ని ముగిస్తూ, న్యూట్రిగార్డ్ టెక్నాలజీతో అవసరమైన పోషకాలను కాపాడుతూ, సూపర్ హెలిక్స్ 1400/1450 వాట్లతో పనిచేసే క్విక్ ఫ్రై టెక్నాలజీ ద్వారా 34% వేగంగా, సమానంగా వంట చేసుకునే వీలుతో, నూనె రహితంగా కూడా క్రిస్పీ వంటకాలను సాధ్యం చేస్తూ ఈ శ్రేణి వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. తొలగించగల నాన్-స్టిక్ ట్రే శుభ్రతను సులభతరం చేయగా, పోటీతో పోలిస్తే 25% తక్కువ స్థలంలో 4.2 లీటర్ల పెద్ద బాస్కెట్‌తో ఎక్కువ పరిమాణంలో వండుకునే అవకాశం కల్పించింది. ప్రత్యేకంగా వచ్చిన అమియో డీఎల్‌ఎక్స్ మోడల్‌లో సీత్రూ కుకింగ్ విండో, అంతర్గత లైట్ సదుపాయం ఉండడంతో ఫ్రైయర్ తెరవకుండానే వంటను ప్రత్యక్షంగా పరిశీలించవచ్చు. నేటి వినియోగదారుల ఆరోగ్యం-సౌలభ్య అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ సిరీస్ రోజువారీ వంటను వేగవంతం చేసి సమయాన్ని ఆదా చేస్తుందని క్రాంప్టన్ స్మాల్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ హెడ్ కేతన్ చౌధరి తెలిపారు. బిజీ కుటుంబాలు, పని చేసే యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ అమియో ఎయిర్‌ఫ్రైయర్లు అన్ని ప్రధాన రిటైల్ అవుట్లెట్లలో అందుబాటులో ఉన్నాయి.

# పరామర్శ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మక్కాలో ఇటువంటి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 18 మంది వారి కుటుంబ సభ్యులను డివిజన్లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , స్థానిక శాసనసభ్యులు ముఠా గోపాల్, మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనసభ్యులు పల్లె రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మమ్మద్ సలీం, యువ నాయకుడు ముఠా జయసింహ, వివిధ డివిజన్లో అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, ఏం రాకేష్ కుమార్, కొండ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శులు సురేందర్, అరుణ్ కుమార్, దామోదర్ రెడ్డి, సాయి కృష్ణ, పోతుల శ్రీకాంత్, మహమ్మద్ అలీ, మీడియా ఇన్చార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు

## గీతా జయంతి సందర్భంగా శ్రీ మద్ భగవద్గీత వ్రాత పోటీలు

వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో 2025 గీత జయంతి సందర్భంగా విధ్యార్దినీ విధ్యార్దులకు శ్రీ మద్ భగవద్గీత వ్రాత పోటీలు నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్. వి.ఆర్.కె మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అక్షర, వికాస్ స్కూల్ ఎన్జీఓస్ కాలనీ వనస్థలిపురంలో పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వబడతాయని, పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వబడతాయని తెలిపారు. తాము ఎంపిక చేసిన 27 శ్లోకాలు నేర్చుకొని 20 శ్లోకాలు, తాత్పర్యం చూడకుండా రాయలని, వంద మార్కులకు పరీక్ష ఉంటుందన్నారు. ఇందులో విజేతలు కాని అభిరుచి ఉన్న విధ్యార్దినీ, విధ్యార్దులు ఈనెల 29న తిరుమల తిరుపతి దేవస్థానం విక్టోరియా మెమోరియల్ స్కూల్ సరూర్‌నగర్ రంగారెడ్డి జిల్లా కాంపిటీషన్‌లో శ్రీ భగవద్గీత కంఠస్థ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొనే విధ్యార్దినీ, విధ్యార్దులు వారి పేర్లు ఈనెల 20వ తేదీ లోపలు నమోదు చేయించుకోవాలని, విజేతలకు ఈనెల 30వ తేదీన బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి 8919416798, సుగ్గున శ్రీ రాములు 9866664588 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని ఈ సందర్భంగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు.

# డ్రైనేజీ కోసం

● రోడ్డు తవ్వారు.. నిర్మాణం మరచి పోయారు ● ప్రగతి నగర్ లో... రెండు ఏళ్లుగా అభివృద్ధికి నోచని రోడ్డు ● గుంతలు తేలిన రోడ్డుతో స్థానికులు, వాహనదారుల ఇబ్బందులు ● ప్రజాప్రతినిధుల ఆధిపత్యం..నిర్లక్ష్యం నడుమ నలిగిపోతున్న ప్రజలు









మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలోని వీధి నెంబర్ 4 లో రోడ్డు అధ్వానంగా దర్శనమిస్తుంది. భరత్ నగర్ నుంచి, మారుతీనగర్, సాయినాథా పురం వెళ్లే మార్గంలోని ప్రగతి నగర్ కాలనీ లోని ఈ ప్రధాన రహదారి అధికారులు, పాలకుల నిర్ల క్ష్యం, ఆధిపత్యం కారణంగా అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. ఈ కాలనీలో గత 2 ఏళ్ళ క్రితం భూగర్భ డ్రైనేజీ పనులు కోసం మంచిగా ఉన్న ఈ రోడ్డును ఇష్టారీతిగా తవ్వి పోశారు. యుజీడి పనులు పూర్తి కాగానే రోడ్ వేయిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధుల నమ్మబలికారు. ఆ పనులు పూర్తయిన తర్వా త నిధుల కొరత చూపి, మీరు మా పార్టీ మనిషి కాదంటూ వివక్షత చూపి ఈ కాలనీ వంక కన్నెత్తి చూడటం లేదని ప్రగతినగర్ కాలనీ అధ్యక్షుడు సంపత్ గౌడ్ వాపోయా రు. మా కాలనీ వాసులు జీహెచ్ఎంసీకి పన్నులు చెల్లిస్తున్నారు.మా కాలనీ ప్రజల ఓట్లు నాయకులకు కావాలి. కానీ, రోడ్లు వేయటం లేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రజావాణి కార్యక్ర మంలో పలు మార్లు అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. జోనల్ కమిషనర్ రవికిరణ్ ను తాను అనేక పర్యాయాలు కలిసి రోడ్డు సమస్యను విన్న వించినా నేటికీ ఫలితం లేదని సంపత్ గౌడ్ వాపోయారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి కూడా తీసుకుని వెళ్ళానన్నారు. ఎవ్వరికి వారు ఇదిగో చేస్తాం... చూస్తాం...అంటూ మాటలు చెప్పారు. చివర కు నిధులు లేవంటూ చేతులు ఎత్తి వేశారని, రోడ్డు తవ్వి పోసి ఇలాగే వదలి వేసి నేటికి రెండేళ్ళు కాలం గడిపారని ఆయన వాపో యారు. నిరంతరం అభివృద్ధి జపం చేసే ప్రజాప్రతినిధులు, అధికారులు తమ కాలనీ లో రోడ్డుని చూస్తే ఎంత అభివృద్ధి చేశారో తెలిసిపోతుందన్నారు. తమ కాలనీలో ఓ రోడ్డు రెండు సంవత్సరాలుగా వేయలేక పోయారని ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ కాలనీ వాసులు ప్రజాప్రతినిధుల పని తీరును తూర్పారబట్టారు. ఈ రోడ్డు అంతా పూర్తిగా పాడై మట్టి రోడ్డును తలపి స్తుంది. ఇటు మౌలాలి, సాయినాథాపురం, భరత్ నగర్, మారుతీ నగర్, ఫ్లోర్ హోటల్, గాంధీనగర్, ఏఎస్ రావు నగర్ తదితర ప్రాంతాలకు వెళ్ళే వాహన దారులు కాలనీ లోని ఈ మార్గం గుండా తమ గమ్యస్థానా లకు చేరుకోవాల్సి ఉంటుంది. చిన్నపాటి వర్షం జల్లు పడితే రోడ్లపై ఉన్న గుంతల కారణంగా కాలనీలోని అంతర్గత వీధుల్లో వరద నీరు నిలిచి పోయి ఇళ్ళల్లోకి చేరుతుం దని స్థానికులు వాపోయారు. సమీపంలోనే సాయిబాబా దేవాలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాలు, వివిధ ప్రైవేటు పాఠశాలలు ఉండటంతో పాటు ఏఎస్ రావునగర్ కు ఇదే దగ్గర దారి కావడంతో అనునిత్యం జనసం చారం, వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో గుంతలు తేలిన ఈ రోడ్డుపై వాహన దారులు వేగం అదుపు తప్పి కింద పడి పోయి గాయాల బారిన పడుతున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు కాలనీలో ని తమ నివాసాలకు చేరుకోవాలంటే అవస్థ లు పడుతున్నారు. ముఖ్యంగా భారీ వర్షం కురిసిన సమయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణిం చాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి ఈ రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసు కోవాలని ప్రగతినగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రదాతలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో మంజూరైన సుమారు 11.50 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ఆయా డివిజనులకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి ఆశీస్సులు అందుకుంటున్న నేత బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరీష్, జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవాబ్ భాయ్, శశిధర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, మధుకర్ రెడ్డి, నాగరాజు, బండ మహేందర్, మెట్ల శ్రీను, బజార్ రెడ్డి, చందు సుంకరి, శివ నాయక్, విజయ్, లక్ష్మణ్, శ్రీనివాస్ రాజు, తిరుపతి యాదవ్, నరేష్, మల్లేష్, అప్పారెడ్డి, రాజేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ హ రిచందన దాసరిని మర్యాద పూర్వకంగా కలిసిన టి.జి.టి.ఏ. హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ (టి.జి.టి.ఏ.) హైదరాబాద్ జిల్లాకు నూతనంగా ఏన్నికైన నూతన జిల్లా కార్యవర్గం ప్రతినిధులు గురువారం ప్రత్యేకంగా జిల్లా నూతన అధ్యక్షులు ఎం. ప్రేమ్‌కుమార్,జిల్లా కార్యదర్శి ఎం. బాలశంకర్,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణల సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి గారిని మర్యాద పూర్వకంగాకల్సి చెట్టు మొక్కను పుష్పగుచ్ఛం అందజేసి అభివాదం చేశారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ కదిరావన్ ,ముకుందరెడ్డిని,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారినికూడ మర్యాద పూర్వకంగాకల్సి వారికి పుష్పగుచ్ఛం అందజేసి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు వెంకట్‌రామిరెడ్డి,సంయుక్త కార్యదర్శి పాండు నాయక్, ఆర్గనైజింగ్ సెక్రెటరి ఎన్. సునీత,కల్చరల్ సెక్రెటరి నిహారిక,స్పోర్ట్స్ సెక్రెటరి అన్వర్,కోశాధికారి మహ్మద్ నయీముద్దీన్,టి.జి.టి.ఏ. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాళ్లు విజయలక్ష్మి,శ్రీదేవి, అసోసియేట్ అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో అమావాస్య అన్న ప్రసాద వితరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట మెయిన్ రోడ్డు వద్ద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై భోజనాలు వడ్డిస్తూ అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ గుప్తా, యువజన సంఘం అధ్యక్షుడు లోకేష్ గుప్తా, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ మణిమాల, ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన లైబ్రరీ వారోత్సవాలు.సిటీ సెంట్రల్ లైబ్రరీ లో సంస్థ చైర్మన్ కే.ఉపేందర్ రెడ్డి సంస్థ సిబ్బందిని అభినందించారు!
: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# హంతకులకు జీవిత ఖైదు తప్పదు

▶▶ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ▶▶ ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్సి,ఎస్టీ కమీషన్ బృందం



బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎస్సి ఎస్టి కమీషన్ చైర్మెన్ తదితరులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 20): ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు రాజశేఖర్‌ను హత్య చేసిన హంతకులకు భవిష్యత్తులో జీవితఖైదు తప్పదని రాష్ట్ర ఎస్సిఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గురువారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో పాటుగా జిల్లా అడీషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, శంషాబాద్ అడీషనల్ డిసిపి పూర్ణచందర్. షాద్‌నగర్ ఆర్డీవో సరిత , ఏసిపి లక్ష్మినారాయణ తదితర బృందం సభ్యులు రాజశేఖర్ కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ప్రభుత్వం తరపున ఎస్సి ఎస్టీ కమీషన్ చైర్మెన్ రాజశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.4.12 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విదంగా నేటి రోజుల్లో కులదురహంకార హత్యలు జరగ దం బాధాకరమన్నారు. ప్రేమించిన పాపానికి అతని అన్నను పాశవికంగా హత్య చేయడం ఘోరమన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే చలించిపోయానన్నారు. సమాజంలో మానవతావాదులు, మేధావులు, విజ్ఞులు, ప్రజాసంఘాలు, మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఇలాంటి ఘటనను కండించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి వచ్చి మృతుడు రాజశేఖర్ కుటుంబ పరిస్థితి చూస్తే తనకెంతో బాదేస్తుందని, ఇంత దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ కుటుంబం ఉండటం చూస్తే దళితుల పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతుందన్నారు. రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగే విదంగా హైదరాబాద్‌లో రూ.50 లక్షల విలువైన డబల్‌బెడ్‌రూం ఇళ్లును అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటుగా ఐదు ఎకరాల భూమి, ఆర్థికంగా ఉద్యోగ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పరువు హత్యల లాంటి సంఘటనలు కొన్ని జరుగుతున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా ఇలాంటి వ్యత్యాసం ఇంకా కనిపించడం శోచనీయమన్నారు. గ్రామంలో పేదరికం అనుభవిస్తున్న రాజశేఖర్ కుటుంబానికి అధికారులు అండగా నిలబడాలన్నారు. రాజధానికి చేరువలో ఉన్న గ్రామంలో పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుందన్నారు. గ్రామంలో నిందితుల నుండి భవిష్యత్తులో పూర్తి భద్రత కల్పించాలని సూచించారు. సీఎంతో మాట్లాడి నిందితులను కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యతీసుకునేలా ఎస్సీ ఎస్టీ కమీషన్ ముందుకు పోతుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా స్పందించినందుకు కమీషన్ చైర్మెన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ...

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. ఈ సందర్భంగా అధికార యంత్రాగానికి తగు ఆదేశాలు జారీచేయడంతో పాటుగా ఎస్సీ ఎస్టీ కమీషన్ గ్రామానికి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు జాంగారి రవి ఎమ్మెల్యేకు దళితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు శంకర్, రాంబాబు నాయక్, డిడి రామారావు, తహశీల్దార్ నాగయ్య, సిఐ విజయ్‌కుమార్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బాధేపల్లి సిద్దార్థ, ఎర్రోళ్ల జగన్, నాయకులు సింగపాగ అనిల్ కుమార్, జాంగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం తరపున బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

# మైనంపల్లి ఆదేశాలతో శరవేగంగా బండరాళ్ళ తొలగింపు : తుమట్ల వెంకటేష్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చొరవతో బండరాళ్ళ తొలగింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన, గౌతంనగర్ 141 డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గౌతంనగర్ ప్రధాన రహదారి పైన ప్రమాదకరంగా మారిన బండ రాయి తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీ వల కురిసిన భారీ వర్షాలకు గౌతంనగర్ ప్రధాన రహదారి పక్కనున్న చిన్న గుట్టపై నుంచి ఓ పెద్ద బండరాయి జారి, కిందనేఉన్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుడి ఆటో రిక్షా పై పడిందని ఈ ఘటనలో అతడికి స్వల్ప గాయాలయ్యాయని, ఆటో రిక్షా పూర్తిగా ధ్వంసమైందన్నారు. బాధితుడిని పరామర్శిం చిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రమాదకరంగా మారిన ఈ బండరాళ్ళను వెంటనే ఇక్కడ నుంచి తొల గించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదే శించారని తెలిపారు. దీంతో జీహెచ్ఎంసి, హైడ్రా అధికారులు 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఈ పనులను చేపట్టా రని ఆయన చెప్పారు. హనుమంతన్న చొరవతో వేగవంతంగా పనులు కొనసాగు తున్నాయని, వారం, పది రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌతం నగర్ డివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు ఎండి ఫరీద్, ముత్యం యాదగిరి, పరమేష్,హిల్ టాప్ సాయి, విక్కీ, శ్రీకాంత్ యాదవ్, హరి%శీ%శంకర్, సంజీవ, కాలనీ వాసులు పాల్గొన్నారు

# ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

## మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్య ఏదైనా పరిష్కరించడానికి ఎమ్మెల్యే వివేకానంద సిద్ధంగా ఉన్నారని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేయించి ఎమ్మెల్యే వివేకానంద ప్రజా మన్ననలు చూరగొంటున్నారని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన యార్లగడ్డ సుబ్బయమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారికి ఎమ్మెల్యే కె. పి.వివేకానంద చికిత్స కోసం రూ. 1,10,000 ఎల్.ఓ.సి. ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాతలు కలిసి బాధితు కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్ ను అందజేశారు.

# ముగిసిన బుగ్గజాతర

## చివరి రోజు భారీగా తరలివచ్చిన భక్తజనం




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 20) : కార్తీకపౌర్ణమి నుంచి ప్రారంభమైన బుగ్గ జాతర గురువారం అమావాస్యతో ముగిసింది. 15 రోజుల పాటు జరిగిన జాతరలో వివిధ జిల్లాల నుంచి భక్తులు లక్షలలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం అమావాస్య కావడంతో భక్తులు ఉదయం నుంచే భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలలో భక్తుల కోలాహలం కనపడింది. 15 రోజుల పాటు జరిగిన బుగ్గజాతరలో 4 లక్షలమంది భక్తులు దర్శిం చుకున్నట్లు అంచనా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ వారు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను, ప్లాస్టిక్‌ను తొలగించి శుభ్రం చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా సీఐ మధు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తానికి 15 రోజుల పాటు వివిధ శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను విజయవంతం చేశారు.

# బాల్యవివాహాల నిర్మూలన ప్రజలందరి సామాజిక బాధ్యత

▶▶ నందిగామ మండలం మామిడిపల్లి ఉన్నతపాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు బాల్యవివాహాల పట్ల అవగాహన ▶▶ కార్యక్రమానికి హాజరై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ఐసిడిస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 20): బాల్య వివాహాల నిర్మూళన ప్రజ లందరి సామాజిక బాధ్యత అని ఐసిడిఎస్ షాద్‌నగర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి బాయి అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు బాల్యవివాహాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఆమె సూచించారు. నందిగామ మండలం మామిడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి ఆధ్వర్యంలో 8,9, 10 తరగతుల విద్యార్థినీ, విద్యార్థుల బాల్యవివాహాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతికి 18యేండ్లు, యువకుడికి 21 యేండ్లు నిండిన తరువాతనే వివాహాలు జరుపాలని, ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తమ గ్రామస్తులు, తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. విద్యార్థినీలు, కిషోరబాలికలు తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సమతుల ఆహారంతో పాటు ఆకుకూరలు, పండ్లు వంటి పౌష్టికాహాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి బాల్యవివాహాల నిర్మూళన అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి మమత, అంగన్‌వాడీ టీచర్లు రుక్మిణి, సరోజ, అమృత, పద్మావతి, వినోద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.